# అసూర్యంపశ్య!

## ధరణికోట (డి.వి) రమణ కుమార్

నేను: రెండు చేతులు ప్యాంట్ జేబుల్లో పెట్టుకొని బస్టాండ్‌లోకి నడిచేను తాపీగా! కోలాహలంగా వుంది! ఎక్కడ చూసినా జనం! ఎవరి లోకం వారిది! ఒక్కొళ్ళు పడుకొని కలలు కంటుంటే, మరికొందరు సినిమా పత్రికల్లో మునిగి పోయారు! ఇంకొంతమంది అరుస్తూ అటూ ఇటూ తిరిగేస్తున్నారు! అటూ ఇటూ చూస్తూ బుక్ స్టాల్ దాటి కేంటీన్ సమీపానికి వచ్చేను! అదిగో... అక్కడున్నాడు గోపీ!

"భలేవారండి మీరు... పాల్వంచ వెళ్దామంటే సరే అన్నారూ? మీరెటు పోయారండీ బాబూ... ఇందాకటి నుంచి మీ గూర్చి తిరగలేక చచ్చిపోతున్నాను!" కొంచెం కోపంగానే అన్నాను.

"అది కాదండీ... మా మామకి టిఫిన్ గూర్చి కొంచెం తిరిగేనంతే - దాంతో రాలేకపోయాను!" సంజాయిషీలా చెప్పేడతను!

కొత్తగూడెంలో డిగ్రీ పూర్తి చేసిన తర్వాత ఎమ్సెట్ ఎంట్రెన్స్ రాసి రిజల్ట్స్ గూర్చి ఎదురు చూస్తున్న రోజులవి! డిగ్రీలో మూడేళ్ళ నుంచీ నాకున్న ఫ్రెండ్స్‌లో వాసు, గోపీ ఇద్దరే ముఖ్యమైన వాళ్ళు! ప్రస్తుతం వాసు ఇక్కడ లేడు - ఖమ్మంలో వుంటు న్నాడు! కొత్తగూడెంలో బోర్ కొట్టి గోపీ నేనూ ప్రతిరోజూ "టౌన్ సర్వే యాత్రలు" మొదలు పెట్టేం! బస్టాండ్ మా దినయాత్ర! రకరకాల మెంటాలిటీలని చూడ్డం... అదో సరదా!

కొంచెం సేపు గోపీ నేనూ మాట్లాడు కొన్నాం! 'ఇక ఇంటికి పోదాం' అనుకునే లోపల అప్పుడొచ్చాడు ఓ అబ్బాయ్! నల్లగా వున్నా పౌడర్ ఎక్కువేయడం వల్ల కొంచెం తెల్లగానే వున్నాడు! లైట్ గ్లాసెస్ పెట్టు క్కొన్నాడు. గోపీని చూడగానే "హల్లో..." అంటూ ఆగిపోయేడు.

కొంచెం సేపు అదీ ఇదీ మాట్లాడేడు! నేను "పోదాం!" అన్నట్లు సంజ్ఞ చేసినా లాభం లేకపోయింది! ఏదేదో మాట్లాడేస్తున్నాడు ఆ కుర్రాడు!

"కేంటీన్‌లో కెళ్ళి టీ తాగి వద్దాం పదండి గురూగారూ!" చనువుగా అడిగేడతడు! సాధారణంగా ఎవ్వరితో మాట్లాడను నేను! గోపీ కూడా చెయ్యి పట్టుకుని లాగేడు - ఇక తప్పదన్నట్టు కదిలేను.

కేంటీన్ మహ బిజీగావుంది.

ఓ మూల కూర్చున్నాం ముగ్గురం!

నేను అటూ ఇటూ చూస్తూ అసహనంగా గడపసాగేను!

ఇంతలో ఆ అబ్బాయి జేబులోంచి ఏదో పేపర్ తీసి. గోపీకిచ్చేడు "వచ్చిందాబ్బా? నిజంగా? నువ్వెప్పుడు రాసేవ్? భలే రిప్లయ్ వచ్చిందిగదా?" అంటూ గోపీ ఏదో అంటున్నాడు నేనటు చూసేను - గోపీ ఏదో చదువుతున్నాడు! ఏదో లెటర్‌లా వుంది నా కెందుకన్నట్లు తల త్రిప్పేను!

"భలేగా వచ్చింది గురూ రిప్లయ్ నేనసలు అనుకోలేదు ఆమె రాస్తుందని! పిచ్చరెస్పాన్స్ వచ్చింది మొత్తానికి!" అతను వెనక్కివాలి గోపీతో అన్నాడు.

"ఆమె" అనేసరికల్లా కొంచెం ఇంట్రెస్టు పెరిగింది!

"ఎవరూ?" అన్నాను కొంచెం ముందుకి వంగి-

అంతే! అతను ఉత్సాహంగా చెప్పుకు పోయేడు!

అతని ఇంటి ప్రక్క ఓ రోజో అమ్మాయి కన్పించిందట "భలేగుంది కదా?" అనుకున్నాట్ట! ప్రక్క ఇంటికి ఆ పిల్ల చుట్టం అని తర్వాత తెలిసింది. అంతే అబ్జర్వ్ చేయడం మొదలెట్టాడు- ఆ అమ్మాయీ ఇతన్ని చూడ్డం మొదలెట్టిందట! దాదాపు వారం వున్న తర్వాత వెళ్ళిపోయిందా అమ్మాయి! పేరు కృష్ణకుమారి అనీ, వైరా జూనియర్ కాలేజీలో హెచ్.ఇ.సి. చదువుతుందనీ తెల్సిందట ఇతనికి! "విరహం" (అలా అనే చెప్పాడా అబ్బాయి) భరించలేక ఆమెని తను ఎలా ప్రేమించిందీ, తన మీద ఎంత ప్రేమ పొంగుతూందీ పది పేజీల వుత్తరం రాసిపారేశాట్ట! చిత్రంగా ఆ అమ్మాయి దగ్గర్నుంచీ కూడా "ప్రేమ"గానే రిప్లయ్ వచ్చిందట!

మరి కొంచెం ఇంట్రెస్ట్ పుట్టుకొచ్చింది నాలో! కాలేజీ అమ్మాయి అనీ, లెటర్ రాయగానే రిప్లయ్ ఇచ్చిందనీ! ఒక్కసారి ఆ లెటర్ చూడాలన్పించింది.

"ఒకసారి చూడొచ్చా!" కుసింత మొహమాటంగా అడిగేను - అన్నదే తడవు ఆ అబ్బాయి లెటర్ తీసి నాకిచ్చేడు! నవ్వుతున్నాడతగాడు - ఆ నవ్వులో 'నాకో అమ్మాయి లవ్ లెటర్రాసిందోచ్చ్' అనే ఆనందం నృత్యం చేస్తోంది... కాదు, గర్వమేమో!


కవర్ నుంచి లెటర్ తీసి చదవడం ప్రారంభించేను. ఒక్కో వాక్యమూ చదువుతున్న కొద్దీ నా మొహంలో కళ తప్పడం ప్రారంభించింది.

ఇదేమిటి? ఏమిటీ వుత్తరం? రాసింది ఆడపిల్లేనా? ఎలా రాయగలిగింది ఇలా? ఇంత దిగజారిపోయి... మై గుడ్‌నెస్... ఎలా? ఎలా? ఎలా రాయాలన్పించింది వుత్తరాన్ని ఇంత దరిద్రంగా - ఛా?

ఏదో కొండలోయల్లో ఎవరో నన్ను బలవంతంగా నిసిరేస్తున్న ఫీలింగ్ కలిగింది - నరనరాల్లో అసహ్యం - మెదడు బద్దలయి పోతోన్న అనుభూతి - ఓ ఆడపిల్ల ఇంత దిగజారిపోయి ఇలా... చేతులు వణుకుతున్నాయి.

'ఆడది' అంటే చాలా గౌరవం నాకు! వాళ్ళల్లో సముద్రమంతటి కరుణ, జాలి, ప్రేమ వుంటాయని, ఆకాశం వంటి నిగ్రహశక్తి, పరిస్థితుల్ని సరిగ్గా అంచన వేసుకునే శక్తి, సహనం, జాబిల్లి వెన్నెలవంటి నిర్మలత్వం వుంటాయని ఇప్పటిదాకా అనుకొంటున్నాను. బట్... ఇదేంటి? ఏంటసలు? ఓ స్త్రీలో ఇంత దిగజారుడుతనం ఇంతటి చీకటి భావాలు, నిర్లజ్జతనమూ వుంటాయని నేనెలా నమ్మేది? హౌ కెన్ ఐ బిలీవిట్? బట్... బట్ దిస్ లెటర్.

కళ్ళల్లో అపనమ్మకమూ, గుండెల్లో ఆవేదన,




పూపిరిలో ఆ(కోశం పొంగుకు వస్తుండగా మరోసారి లెటర్ చదివేను. కళ్ళ ముందు కృష్ణకుమారి వుత్తరం వికటాట్టహాసం చేస్తూంది.

వైరా,
25-10-84.

డియర్ రమేష్,

మీ లెటర్ అందింది - చాలా ఆనందంగా వుంది రమేష్! నా మీద ఇంత (పేమ వుందని నేను ఎప్పుడూ వూహించుకోలేదు. నిజం సార్! ఆ రోజుల్లో మా (పక్కింటి నుంచి కిటీకీలో మీరు కన్పించిన వేళ 'ఎవరో ఈ అబ్బాయి ఎంత బాగున్నాడు?' అనుకొన్నాను. ఆ క్షణంలోనే మీరంటే 'ఏదో' కలిగింది నాలో! రా(తిళ్ళు మిమ్మల్ని గూర్చి కలలు కనేదాన్ని! ఆ కలలో మీరు... నేనూ... అబ్బ ఆశ! నేను వచ్చినా చెప్పనంతే!

నిజంగా అంత గాఢంగా (పేమించారా రమేష్ నన్ను? మరి ఎందుకు దాచుకున్నారు, అంత 'లావా'ని మీలో?

ఇక చెప్పేస్తున్నాను రమేష్ - నేనాగలేను! ఐ లూ లవ్యూ!

ఏమన్నారు... నా నడుము అర్జునుడి విల్లా, నా పెదిమలు గులాబీ రేకులా, నా కళ్ళు గండు తుమ్మెదలా? నా చేతులు తామర తూడులా, నా నడక హంస గమనమా? నా జఘన భాగం గగన తలమా? నా మహోన్నత హిమ శిఖరాలు అద్భుత సౌందర్యాలా? నేను నడుస్తుంటే కోయిల పాడినట్లు, జలపాతం దూకినట్లూ వుంటుందా.

నేనంత అందగత్తెనా? అంత అద్భుతంగా వుంటానా రమేష్.

మరి మిమ్మల్ని చూసే నా చూపుల్లో మీకు మరేమీ కన్పించలేదూ?

సరే... మీకో న్యూస్ చెప్తున్నాను! వినండి (సారీ చదవండి)! నేనూ, మా అన్నయ్య, వదిన, అక్క, బావ రేపు కాక ఎల్లుండి (అంటే 29న) సినిమాకి వెళ్తున్నాం! 29న నా బర్త్‌డే - చూస్తా 'ఏమిస్తారో' (అబ్బా ఆశ)! మా వెనుకే కూర్చోండి - కాళ్ళూ చేతులూ తాకొద్దబ్బాయ్... ఇప్పుడే చెప్తున్నా, ఇం(టవెల్‌లో సినిమా హాల్ (పక్కన గల తుమ్మ చెట్ల దగ్గరికి రండి! అక్కడ మాట్లాడు కుందాం... ( మీ 'ఇష్టం') ఓకే? అన్నట్టు సినిమా పేరు... ఏదో హిందీ సిన్మాబ్బా... ఆ... 'ముఝే ఇన్సాఫ్ చాహియే!' వస్తారుకదూ - తప్పకుండా రావాలి ఎన్ని కళ్ళతో ఎదురుచూస్తానో తెల్సా - ప్లీజ్ రారా?

ముద్దుల్తో ప్లస్ గుద్దుల్తో,

మీ (పేమిక,
కృష్ణకుమారి, వైరా!

గమనిక: నా (పేమని కాదంటే హాల్‌కి రావొద్దు!

చదూతున్న నాకు అసహ్యం వేసింది. జుగుప్స వేసింది. ఆ పిల్లని ఖండఖండాలుగా నరికెయ్యాలన్పించింది. గొంతెత్తి "ఆడదానా! ఎంత (కూరురాలివి - ఎంత కాముకిరాలివి నువ్వు!" అని అరవాలన్పించింది.

టీ తాగి అ(డస్ చూసేను మరోసారి మనస్సులోనే నోట్ చేస్కొన్నాను - ఆ అబ్బాయి వెళ్ళిపోయేదు - గోపీ బిర్లిచ్చి నాతోపాటే బైటికి వచ్చేదు. అతనంటున్నాడు నిట్టూర్చుతూ "భలే లక్కీవాడండీ మొత్తానికి! ఇంకెంత? 'ముగ్గు'లో దించడానికి?" నేనేమీ మాట్లాడ్లేదు. అసలు మాట్లాడే స్థితిలో లేను -

ఇంటికొచ్చి పడ్డాను - చదవాలన్పించలేదు -

'ఎలా? ఎలా ఎందుకిలా? ఆమె ఎలా రాయగల్గిందిలా?' ఆలోచించి... ఆలోచించి మెదడు చిరిగి పోయేట్లుంది! ఆరోజు పన్నెండింటి వరకూ ఆలోచించాను. చివరికో నిర్ణయానికొచ్చేను... చాలా తీ(వమైన నిర్ణయాన్కి! కృష్ణకుమారికి వుత్తరం రాయాలని-

ఓ ఆడపిల్లకి - అందులోనూ టీనేజ్ గాళ్‌కి లెట(రాయడానికి నేను భయపడ్లేదు. ముందు నా ఊహల్ని సమూలంగా తుడిచేసినందుకు తిడ్తూ వుత్తరం రాసి నా కసి తీర్చుకోవాలి - ఆడదంటే నాకున్న గౌరవం, భక్తిని ఆమె ఎలా (తుంచేసిందో తెలియజెప్పాలి, ఎంతగా ఆమె దిగజారిపోయిందో చెప్పాలి - ఆడ తనం ఎంత పవి(తమైనదో వివరించాలి... దిగజారిపోతూన్న ఆమెకి ఆ జారుడు మెట్ల లోతెంతో చెప్పాలి.

లేచి ఆమెకి లెట(రాయడం మొదలెట్టేను. రాసినతరువాత ఓ సారి చదివాను -

ఫర్వాలేదు నా కసినంతా వుత్తరంలో చూపించేను!

కొత్తగూడెం,
27-10-84.

మిస్ కృష్ణకుమారీ -

మిమ్మల్ని నేను చూళ్ళేదు. బహుశా ఒక వేళ చూడడాన్కి కూడా ఇష్టపడననుకొంటా!

నా దురదృష్టమనుకొంటాను - రమేష్ అనే కు(రాడికి మీరు (సారీ 'నువ్వు' అనే మాటే నీకు చెల్లుతుంది!)... నువ్వు రాసిన వుత్తరం పొరపాటున చూసేను.

ఎంత దిగజారిపోయేవ్? మరింత కాముకిరాలి వయిపోయేవ్? ఎందుకు... ఎలా రాయగలిగేవ్ ఈ వుత్తరాన్ని! ఆడదంటే నాకు గౌరవం, భక్తి! ఆడదానిలో నీలాకాశం వంటి నిర్మలత్వాన్ని కోరుకుంటాను నేను. మహోన్నత శిఖరంలా, అర్జునుడి విల్లా, గండుతుమ్మెదలా, గగనతలాలా? ఛీ! నీలాంటి అడదాన్ని ఇంతవరకూ చూడకపోవడంవల్లే అనుకుంటా నా (పేమ ఇంతలా పెరిగింది. ఆడజాతి మీద మనస్సులో ఇన్ని చీకటి గుహలుంటాయని, తుమ్మ చెట్ల సందుల్లో తిరగాలనే కోరిక నీలాంటి వాళ్ళల్లో ఇంతలా వుంటు ందని, సము(దలోతుల వంటి కోరిక హోరులు ఆడవాళ్ళని ఇంతలా దిగజారుస్తుందని కల్లోకూడా అనుకోలేదు.

కానీ...... ఒక్క విషయం-

జీవితం అంటే తుమ్మచెట్లు, చీకటి, సీట్ (కింద నుంచి కాళ్ళూ చేతులూ నొక్కడాలు కాదని గుర్తుంచుకో-

జీవితమంటే ఆకాశ నిర్మలత్వం అని నేర్చుకో-

ఎం(టెన్స్

ఆం(ధా మెడికల్ & ఇంజనీరింగ్ ఎం(టన్స్ పరీక్షలకు పోస్టల్ కోచింగ్;

వివరములకు రూ. 5/- లు M.O to Director, Sri Vagdevi Study Centre, Dr. Rajasekhara rao Street, Ramachandra-raopet, ELURU-534002

నీవు బాగుపడ్డావన్న ఆశలేదు - అయినా అడుగుతున్నాను ఓ అన్నగా - జీవితంలో బాగుపడు!

— రమేష్ కుమార్, డి.వి,

మర్నాడు లెటర్ని పోస్ట్ చేశాను.

** ** **

చాలా రోజుల తర్వాత ఓ రోజు నాకో రిజిస్టర్ పోస్ట్ వచ్చింది.

ఆశ్చర్యపోయేను! దానికి కారణం... ఆ లెటర్ ఆ కృష్ణకుమారి నుంచి రావడం! చించేద్దామనుకొని ఆగిపోయాను! ఎంచేతంటే, ఎలా నన్ను తిడ్తుందో? వుత్సాహం! చించి చదివాను.

బ్రదర్ రమణా -

మీ లెటర్ చదివిన మరుక్షణం నవ్వొచ్చింది, ఏడుపూ వచ్చింది.

దిగజారుడు మనుషుల మీదున్న మీ ఆపహ్యాంకి ముచ్చటేసింది. అలాగే ఆడజాతిపై వున్న భక్తికి మెచ్చాలనీవుంది.

ఆ అబ్బాయికి నే వ్రాసిన వుత్తరం చదివి మీరు చలించి పోయి నన్ను తిడుతూ లెటర్ రాసినందుకు - దాని ద్వారా నీ 'సెన్సిటివ్'ని గమనించేను!

ఎలా థాంక్స్ చెప్పను-

ఒక్కమాట... ఓ చెల్లిగా -

ఆయనకి నే రాసింది నిజమే! అయితే దాని రిజల్ట్స్ ఏంటో మీకర్థం కావు - నాకింతవరకూ అర్థంకావట్లేదు... నాకే!

ఎందుకైనా మంచిది... నా దిగజారుడుతనం ఎంతో రమేష్ నడగండి చెప్తాడు.

అతనిప్పుడు పట్టాభిగారి నర్సింగ్ హోమ్‌లో వుంటున్నట్లు (జాబ్ అనుకుంటా) తెల్సింది - కలవండి -

ఎప్పుడైనా మా వురొస్తే రండి.

యువర్స్ సిస్టర్-
కృష్ణకుమారీ
(వైరా)

ఆమె రాతల్లో సున్నితత్వం వుంది - బట్ చేతల్లో, జీవితంలో లేదు. ''వుత్తరాలు రాయడం కొందరి కళ - ఈ పిల్లకీ ఆ కళ కొద్దిగా ఎక్కువ మోతాదులోనే వున్నట్లుంది'' కసిగా అనుకొని చింపేసానా వుత్తరాన్ని!

ఆ రోజు రాత్రి పట్టాభి రామయ్యాగారి నర్సింగ్ హోమ్‌కి వెళ్ళేను. ఓ నర్స్‌ని అడిగేను - వింతగా చూసింది నన్ను.

''ఎవరూ? రమేషా? ఆ పేరున్న మనిషెవరూ ఇక్కడ పన్జేయట్లేదు కదూ?'' ప్రక్క సిస్టర్‌ని అడిగేరామె.


ఇద్దరూ 'లేదన్నారు' మరి... ఇదేంటి? ఆ పిల్ల ఇలా రాసిందేమిటి?

నీరసంగా వెనక్కి తిరగబోతున్న నన్ను ఆపి అడిగింది ఇంకో ఆమె-

''పేరేమిటన్నావ్-?''

''రమేషండీ!'' అన్నానేను!

''ఆ అబ్బాయా? పన్జేయట్లేదిక్కడ - కానీ ఇక్కడ




మొన్నే జాయినయ్యాడు - రూమ్ నెంబర్ 12 కి వెళ్ళు బాబూ!'' అందావిడ.

ఆశ్చర్యపోయేను - జాయినవ్వడమేమిటి?

పన్నెండో గది తలుపు తీసి లోనికి చూసేను బెడ్ మీద ఎవరో పడుకొన్నారు శవంలా-

ఒళ్ళంతా కట్లు - ఒంటిని సున్నంతో నింపినట్లు-.

దగ్గరికి వెళ్ళి చూసేను - అతను... రమేష్!

## కళ్ళు

భావాలకు వాకిళ్ళు!
కన్నీళ్లకు పుట్టిళ్లు!
ఆనంద బాష్పాలకు
మెట్టినిళ్ళు!
అవి విప్లవాలకు
సంకేతాలు!
ముఖారవిందాలకు
అందాల కేతనాలు!
జీవిత కాసారంలో
విప్పారిన కలువలు!
నిరంతరం వెంట నిలిచే చెలులు!
సుందర సురుచిర
దృశ్యాలను చూపే గవాక్షాలు!
దృష్టిని ప్రసాదించే ఖరీదైన వరాలు!
దైవమిచ్చిన అపూర్వ ఆభరణాలు!

-కొడిమెల శ్రీరామమూర్తి

''మీరాండీ గురూగారూ?'' కళ్ళువిప్పి అన్నాడు.

నాకేం అర్థమవట్లేదు!

''ఏం జరిగిందండీ?'' అడిగేను నేను.

పిడికిలి బిగించబోయేడు - ఎక్కడో 'క్లిక్' మంది.... ''హమ్మో'' అంటూ అరిచి పళ్ళు కొరుకుతూ చెప్పాడు ''పెద్ద ఘోరం జరిగిపోయింది గురో... మీకు ఓ లెటర్ చూపించేను చూడండి, అదిగో, అదే... ఆ ముం...చేసిన పనే ఇది!''

''ఏంటీ? అసలేమయ్యింది? వివరంగా చెప్పండి!'' అయోమయంగా అడిగేను.

''ఆరోజు 29న సినిమా హాల్‌కి రమ్మని రాసింది గుర్తుందా గురూ గారూ? అలాగే 'వైరా' పోయేను. తుమ్మచెట్ల సందుల్లో ఇంటర్వెల్‌లో వెయిట్ చేస్తుంటే వాళ్ళక్కా బావ, అన్నా వదినెల్తో వచ్చి నన్ను చూపిస్తూ ఏదో చెప్పింది! అంతే వాళ్ళ అన్నయ్య, బావ ఇద్దరూ కల్సి నన్ను ఏ పార్ట్ కా పార్ట్... హబ్బా... నాయనోయ్...!'' మూలిగేడు.

అదిరిపోయేను! కళ్ళముందు కృష్ణకుమారి ఉత్తరం కన్పిస్తోంది ''నా దిగజారుడు మెట్లలోతెంత?'' మనసులో అనుకున్నాను - ''బ్రేవో కృష్ణా! హేట్సాఫ్ టు యూ?''

ఆ కుర్రాడికి చెప్పి బైటికొచ్చేను.

ఓ సన్నని చిర్నవ్వులా పెదాలనుంచి జారిపోయింది.

దాన్నలాగే అదిమిపట్టి, రెండు చేతులు ప్యాంటు జేబుల్లో పెట్టుకొని రోడ్ పైకి నడిచేను తాపీగా!

** ** **

రచయిత:-

ఓ ఆడపిల్ల అంత దిగజారిపోలేదంటూ నేను ఓ రచయితగా ''ఆత్మవంచన (?) చేస్కొంటూ నేనీ కథ రాసేనని, అలాంటి వాళ్ళెందర్నో చూపిస్తామని మా ఫ్రెండ్స్ అన్నారు! ఉండొచ్చు... ఉన్నారు కూడా... అలాంటి వాళ్ళు! అందుకే ఇది వాళ్ళకే అంకితం! మారమని కాదు - ఆడపిల్లలూ... ఆలోచించండి జస్ట్!